‘సెక్సెపర్ట్’

అను

## కొడవటిగంటి కుటుంబరావు

●

*-సెక్స్ బూతు కాదు*

*-అది జీవికి సహజ ధర్మం*

*-దాన్ని గురించి శాస్త్రీయ విజ్ఞానం ఆరోగ్యవంతమైన జీవితానికి అత్యావసరం*

●



# వివాహ జీవితంలో

సెక్సును గురించి చదవాలని వుందా? హాయిగా, నిర్భయంగా చదవండి. దాంపత్య సుఖాలను, విధులను గురించి చదవడంలో దోషంలేదు.

ఎవరైనా చూస్తున్నారేమోనని సందేహంతో యిటూ అటూ చూడకండి.... ఎవరైనా వచ్చినా కంగారుపడి పేజీలు తిప్పివేయకండి, మీకు చదవాలని వున్నప్పుడు స్వేచ్ఛగా చదివెయ్యండి. మీకు పెళ్ళి అయిందా? అయితే భార్యాభర్త లిద్దరూ కలిసి చదవండి. [పెళ్ళి కాబోయే యువతీ యువకులు సెక్సును గురించి చదివేందుకు సిగ్గుపడక్కర్లేదు. సైన్సు విషయాలు తెలుసుకుంటున్నామని సగర్వంగా చదవండి.]

పెళ్ళయి చాలా కాలమైనా ఒక్కసారి కూడా పరిపూర్ణంగా "సెక్స్" తృప్తిని పొందలేక పోయినవారు అనేకమంది వున్నారు. ఒకావిడకు పెళ్ళయి అప్పుడే ఏడేళ్ళవుతోంది. నల్గురు పిల్లలు కూడా పుట్టారు. అయినా యింతవరకు ఆవిడ పరిపూర్ణ దాంపత్య సుఖాన్ని అనుభవించ లేదట. ఆవిడ ఒక్కరేకాదు, అనేకమంది జీవితాలలో ఇటువంటి బాధలెన్నో మరుగు పడిపోయి వుంటాయి. హృదయాల మధ్య నున్న తెరలు తొలగించి, ఒకరి బాధ నొకరు తెలుసుకుని పరిపూర్ణ సుఖాన్ని పొందడానికి భార్యాభర్తలు కృషిచెయ్యాలి.

### బూతు కాదు

పెళ్ళయినా "సెక్స్" తృప్తి పొందలేక పోవడానికి కారణమేమిటి? మన సంఘంలో "సెక్స్" అంటే బూతుకింద పరిగణిస్తారు. చిన్నతనంలో "సెక్స్" విషయాలలో కుతూహలం చూపిస్తే పెద్దవాళ్ళు చీవాట్లు పెడతారు. "సెక్స్" అంటే తెలుసుకోవాలని వున్నా ఏదో చాటునా మాటునా ఎవ్వరూ చూడకుండా రహస్యంగా తెలుసుకోవలసిందేకాని స్వేచ్ఛగా తెలుసుకునేందుకు వీల్లేదు. "సెక్స్" వాంఛ చుట్టూ అనేకంగా కట్టుబాట్లు, నీతినియమాలు ఒకటేమిటి ముళ్ళతీగల్లా అనేక నిర్బంధాలున్నాయి. చిన్నతనమంతా అటువంటి భయాలతో గడిపితే పెళ్ళయిన తర్వాత "సెక్స్" సమస్యలు రాకమానవు. ఆ భయాలు ఇంకా నరాల్లో వేళ్ళాడుతూ వుండిపోయి పూర్తిగా "సెక్స్" తృప్తిని పొందకుండా కూడా చేస్తాయి.

"సెక్స్"ను గురించిన అజ్ఞానంవలన అనేకమంది సుఖాన్ని పొందలేకపోతున్నారు. మగవాళ్ళలో చాలామందికి తమ భార్యలకు శారీరకంగానే కాకుండా, మానసికంగా కూడా సంతోషాన్ని యివ్వాలన్న విషయం తెలియదు. "సెక్స్" అనుభవం యిద్దరికీ తృప్తికరంగా వుంటేనే ఎక్కువ ఆనందం వుంటుందని తెలియని ఆడవాళ్ళనేకమంది వున్నారు. "సెక్స్" అనుభవాన్ని ఏదో తప్పనిసరి కాలకృత్యం క్రింద పరిగణించే భార్యలున్నారు. అటువంటివారు "సెక్స్"ను గురించి విధాయకంగా చదవాలి. పిల్లలు పుట్టిన తర్వాత సాధారణంగా




ఆడవాళ్లు తమ శక్తిని, కాలాన్ని కేవలం పిల్లలకే కైంకర్యం చేస్తారు. భర్తకి సుఖాన్ని ఇచ్చి సుఖంపొందాలన్న విషయం క్రమక్రమంగా మరచిపోతారు. తల్లిగా మారిన స్త్రీ భర్తకు ప్రేయసిగా వుండడానికి అంతగా ఆసక్తి చూపదు. దానికి కారణం ఓపిక సడలిపోవడమేమో ననిపిస్తుంది. కాని పరిశీలిస్తే వారి దృష్టిలో "సెక్స్" అనుభవం వినోదంకోసం, ఆనందంకోసం కాదని, ప్రధానంగా సంతానాభివృద్ధి కోసం అని తెలుస్తుంది. అందుచే వారు కోల్పోయే సుఖాన్ని వారే తెలుసుకోలేకపోతారు.

చాలామంది ఆడవాళ్లు "సెక్స్" అనుభూతిలో అంతగా ఉద్రేకం పొందకుండా వుండేందుకు ప్రయత్నిస్తారు. భర్త ఉద్రేకంలో ఒళ్ళు తెలియకుండా వున్నప్పుడు తాముకూడా ఉద్రేకంలో ఒళ్ళు మరచిపోతే భర్తకు పూర్తిగా లొంగిపోయి నట్లయిపోతుందని అంతగా చలించకుండా "సెక్స్" అనుభవంలో పాల్గొంటారు. ఈ విధంగా మగవారిపై ఆడవారు తమ ఆధిక్యతను చూపించడానికి యత్నించడం కేవలం తెలివితక్కువతనమనవచ్చు. అర్థంలేని ఆ ఆధిక్యతకోసం వారు కోల్పోయే పూర్తి సెక్స్ అనుభవం సుఖాన్ని వారు తెలుసుకోలేకపోతున్నారు.

## ఏటేటా కాన్పులు

ఏటేటా కాన్పులు వస్తుంటే "సెక్స్" అనుభవమంటే చాలామంది ఆడవాళ్ళకి భయం, ఏవగింపూ ఏర్పడుతుంది. అటువంటివాళ్లు "సెక్స్" విషయాలలో సరియైన సలహాలు పొంది, "బర్త్‌కంట్రోలు" పద్ధతులు తెలుసుకుంటే స్వేచ్ఛగా ఏ భయాలు లేకుండా "సెక్స్" సుఖాన్ని పొందవచ్చు.

కొంతమంది మగవాళ్ళు, ఆడవాళ్ళు ఇంటిపనులలోనో, ఆఫీసు పనుల్లోనో మునిగిపోయి దాంపత్య సుఖంకోసం పాటుపడడం జీవితపు నిజమైన పని అని మర్చిపోతారు. వారు తమ పనులతో అలసిపోయి విసిగిపోయి తాము చేసే పనుల జాబితాలో ఆఖరిపనిలా "సెక్స్"ని పెట్టుకొని ఏదో అవగొట్టేద్దాం అన్న భావంతో "సెక్స్" పని ముగిస్తారు.

కొంతమందిలో భర్తకన్నా భార్యకో, భార్యకన్నా భర్తకో "సెక్స్" వాంఛ అధికంగా వుండవచ్చు. అటువంటప్పుడు "సెక్స్" వాంఛ అధికంగా లేనివారికి కష్టం, విసుగు కలుగుతుంది. ఆ దంపతులకు దాంపత్య సుఖం అంతగా వుండదు. "సెక్స్" వాంఛ అసాధారణంగా తక్కువగా వుంటే వెంటనే సరియైన డాక్టర్ సలహా పొంది బలానికి మందు పుచ్చుకుని జీవితాన్ని సుఖవంతం చేసుకొనడానికి ప్రయత్నించాలి. సతీపతులకు అన్నివిధాలా ఉజ్జీ కుదిరితేనే జీవితంలో సుఖం ఉంటుంది.

## ఆయుధం కాదు

పెద్దమనిషి అయినప్పటినుంచి ప్రతి ఆడపిల్లా "సెక్స్"ని ఒక ప్రబలమైన ఆయుధంలా వుపయోగించడం నేర్చుకుంటుంది. ఆ "సెక్స్"ని ఎవరికీ లభ్యం గాకుండా వెనక్కి దాచివుంచి బోలెడు మెప్పులు పొందుతుంది—మంచి పిల్ల అని అనిపించుకుంటుంది. ఆ అమ్మాయికి ఆ అలవాటు పెళ్ళయిన తర్వాత కూడా వుంటుంది. భర్త తనకి నచ్చిన పనులు చేస్తే బహుమతిగా 'సెక్స్' అనందాన్ని యిస్తుంది. భర్త తన కేమైనా కోపం తెప్పిస్తే శిక్షగా 'సెక్స్'ను నిరాకరిస్తుంది. ఆడవాళ్ళు 'సెక్స్'ని ఈ విధంగా ఒక ఆయుధంలా వుపయోగిస్తే వాళ్ళ దాంపత్య సుఖం తప్పకుండా చెడిపోతుంది. వాళ్ళ భర్తలు విసిగిపోయి చెడుత్రోవలు కూడా పట్టవచ్చు. 'సెక్స్‌వాంఛ' మొగుడూ పెళ్ళాల మధ్య సహజమైనది. దానిని అణచిపెట్టేందుకు, వెనక్కి నెట్టేందుకు ప్రయత్నించడం చాల పొరపాటు. భార్యాభర్తల 'సెక్స్' సుఖం వారి హృదయాలలో వున్న పరస్పరానురాగానికి భౌతిక రూపమని చెప్పవచ్చు. అందుచే వారిద్దరు "సెక్స్" సుఖాన్ని పూర్తిగా అనుభవించేందుకు యత్నించాలి.

## మార్పు అవసరం

ఒక్కొక్కప్పుడు "సెక్స్" అంటే


విసుగు పుడుతుంది. దానికి అనేక కారణాలు వుండవచ్చు. నిత్యజీవితంలో మార్పులేమీ లేకపోవడంవల్ల, భార్యభర్తలిద్దరూ చాలా కాలంనుంచి కలసివుండడంవల్ల, వివాహ జీవితంలో మొగుడూ పెళ్ళాల మధ్య సాధారణంగా వచ్చే తగవులవల్ల, "సెక్స్" అంటే మోజు, క్రొత్తదనం పోయి ఏదో విసుగు, అసహ్యం కలుగుతుంది. అటువంటి విసుగు కలగకుండా చేసుకోవాలంటే "సెక్స్" అనుభవాన్ని అప్పుడప్పుడు వేర్వేరు వింత వింత విధానాలలో అన్వేషించాలి. పడక గదులు, చుట్టూ దృశ్యాలు మారుస్తూ వుండాలి. అంతేకాని భర్తలు భార్యల్ని, భార్యలు భర్తల్ని మారిస్తే ఎక్కువ కొత్త ఆనందం వస్తుందనుకోడం పొరపాటు. ఒకర్ని ఒకరు ఆరాధించుకుంటూ చాలాకాలంనుంచి విడిపోకుండా స్థిరంగా కలిసివున్న భార్యాభర్తలే ఎక్కువ "సెక్స్"సుఖాన్ని పొందగలరని అనుభవం వున్నవాళ్ళ కందరికి తెలుసు.

"సెక్స్" సుఖాన్ని పూర్తిగా అనుభవించేందుకు సులభమార్గాలు అనేకంవున్నాయి. మొగుడూ పెళ్ళాలు ఒకరికొరకు ఒకరు సెక్స్" సుఖాన్ని విరివిగా యిచ్చేందుకు తూహలంగా వుండాలి. "ఇప్పుడు కాదు" అని అనాలని వున్నప్పుడు "సరే" అనడం నేర్చుకుంటే కాలం సంతోషంగా గడిచి పోడం మొదలిడుతుంది. ఏదో తీరిక వున్నప్పుడే "సెక్స్" సుఖాన్ని పొందేందుకు చూడకూడదు. "సెక్స్" సుఖంకోసం మనం పక్కాగా తీరిక చేసుకోవాలి. పడుకునే వేళకు బొత్తిగా అలసిపోకుండా వుండేందుకు ఆడవాళ్లు పనులు పెందరాళే చక్కబెట్టుకోవాలి. వీలుంటే మధ్యాహ్నంవేళ కొంచెం సేపు నిద్రపోతే రాత్రి పక్కదగ్గరకి వచ్చేటప్పటికి అలసటగా వుండదు. భార్య వంటింట్లో పని ముగించుకుంటూన్నప్పుడు భర్త ఒక కునుకుతీస్తే భార్యాభర్తలిద్దరూ రాత్రి సరదాగా గడపచ్చు. కేవలం రాత్రి పూటే "సెక్స్" అనుభవం పొందాలని మీలేదు, ప్రొద్దునే మొగుడూ పెళ్ళా ద్దరూ నిద్రలోంచి సేదతీరి మేల్కొంటే వ్వుడు "సెక్స్" సుఖం పొందడం చాలా యిగా వుంటుంది. ఎప్పుడూ "సెక్స్" నుభవానికి కాలనిర్ణయం పెట్టకూడదు. వరికి ఎప్పుడు ఆనందంగా వుంటే అప్పుడు అనుభవించాలి.

## ముద్దు ముచ్చటలు

పగలల్లా ఒకరితో ఒకరు దెబ్బలాడుకుని రాత్రి "సెక్స్" సుఖం పొందాలని చూస్తే అంత ఆనందంగా వుండదు. ఒకరిమీద ఒకరు ప్రేమను ప్రకటించుకుంటూ వుండడం అలవాటు చేసుకోవాలి. అప్పుడప్పుడు ప్రేమతో ముద్దులు పెట్టుకోడం ఒక మంచి అలవాటు. ముద్దులో అద్భుతమైన శక్తులు వున్నాయి. ఎక్కువగా ముద్దులు పెట్టుకున్నకొద్దీ ఎక్కువగా యిద్దరూ సన్నిహితు లవుతారు. అప్పుడు మీకు "సెక్స్" తృప్తిని పొందే అవకాశాలు ఎక్కువవుతాయి.

మీకు పెళ్ళయి చాలకాలమైందా? పెళ్ళయిన మొదటిరోజుల్లో మీ రిద్దరూ ఒకరికోసం ఒకరు ఎంతగా ఎదురు చూసుకునేవారో జ్ఞాపకం చేసుకోండి. మొదటి ముద్దులోని కొత్తదనం, మొదటిరాత్రి మాధుర్యం గుర్తుకు తెచ్చుకోండి. మీకు పిల్లలు వుంటే వాళ్ళని జాగ్రత్తగా మీకు తెలిసినవారికి వప్పచెప్పి ఒక్కరాత్రి వాళ్ళకి దూరంగా గడపండి. ఒకరినొకరు తప్ప మిగతా



విషయాలన్నీ మరచిపోయి, చీకూ చింతా లేకుండా క్రొత్తగా పెళ్ళయినవాళ్ళలా మళ్ళీ ఒక్కరాత్రి గడిపేందుకు యిద్దరూ ప్రయత్నించండి. మళ్ళీ మీ జీవితంలో ఏవో కొత్త సంతోషాలు ప్రవేశించినట్టు తెలుసుకుంటారు.

ఇవన్నీ చేసినా మీకు "సెక్స్" తృప్తి లభించకపోతే మీలో ఏవో "సెక్స్" సమస్యలు తీవ్రమైనవి వుండివుంటాయి. అటువంటప్పుడు మీరు ప్రత్యేకమైన సలహా పొంది మీ జీవితాల్ని సుఖవంతంగా చేసుకొనడానికి ప్రయత్నించాలి.

ఈ వ్యాసం ముగించేముందర "సెక్స్" సుఖం పొందేందుకు భార్యాభర్తలు చేయవలసిన పనులు విడివిడిగా వివరిస్తా:

## భర్త కర్తవ్యాలు

అప్పుడప్పుడు మీరు మీ ఆవిడను ఇంటి పనుల నుంచి, బాధ్యతల నుంచి, పిల్లల గొడవనుంచి దూరంగా తీసుకువెళ్ళండి. ఆవిడకు తెలియకుండా ముచ్చటైనవేవైనా కొని ఆవిడకిచ్చి ఆశ్చర్యం, సంతోషం కలిగించండి. ఆవిడంటే మీకు చాలా యిష్టమని తెలియచేయాలి. కష్టపడి ఆవిడ ఇంటిపనులన్నీ చేసుకుంటూ వుంటే ఆవిడ పనుల్ని మెచ్చుకుంటూ వుండాలి. ఆడవాళ్లు చాలా అల్పసంతోషులు. వాళ్ళని మెచ్చుకుంటే వాళ్ళకి ఎంతో ఆనందంగా వుంటుంది. వంటచెయ్యడం, పిల్లల్ని చూడడం, ఇంటిబాధ్యత నిర్వహించడం ఆడవాళ్ళ శక్తుల్ని తోడేస్తూ వుంటాయి. ఆడది కష్టపడుతూ వున్నట్టు మగవాడు గుర్తించకపోతే ఆవిడకు ఎంతో బాధ కలుగుతుంది. కోపం, అసహ్యం కూడా కల్గుతాయి. ఆవిడ పనిచేస్తున్నందుకు ఆవిడను మెచ్చుకోవడం మరచిపోకూడదు. కష్టమైన పనుల్లో ఆవిడకి సాయంచేస్తూ వుండాలి.


ఆవిడ లేకపోతే మీరు వుండలేరని ఆవిడకు తెలియచెయ్యాలి. ఆడవాళ్ళని జయించేందుకు "ముద్దు" బ్రహ్మాండమైన ఆయుధమని చెప్పవచ్చు. వాళ్ళమీద యిష్టం తెలియజేస్తూ ముద్దుపెట్టుకుంటూ వుండాలి. ముఖ్యంగా "సెక్స్" సుఖం కలగాలంటే "సెక్స్" క్రియకు ముందర, తర్వాతకూడా మగవాళ్ల ఆడవాళ్ళని తియ్యటి మాటలతోటి, ముద్దులతోటి చాలా సేపు తృప్తిపర్చాలి. మగవాళ్లు క్షణం "సెక్స్" క్రియతో తృప్తిపడిపోతారు. కాని ఆడవాళ్ళకు "సెక్స్" క్రియ ఎంత ముఖ్యమో, తియ్యటి మాటలు, ముద్దులూ కూడా అంత ముఖ్యమే. ఈ విషయం మగవాళ్లు గుర్తిస్తే వాళ్ళ భార్యలకు ఎక్కువ సంతోషం కలిగే అవకాశాలున్నాయి.

## భార్య విధులు

భార్య చేయవలసిన పనులు :

ఆడవాళ్ళు ఆకర్షణీయంగా వుండేందుకు ప్రయత్నించాలి - ముఖ్యంగా రాత్రివేళ భర్తదగ్గరకు వెళ్ళేప్పుడు అందంగా కన్పించేందుకు ప్రయత్నించాలి. కొంతమంది ఆడవాళ్లు మంచి చీరెలు ఎవరేనా యింటికి వచ్చినప్పుడో, పొరుగువాళ్లు చూసేందుకో, ఎక్కడికేనా వెళ్లేటప్పుడో, కట్టుకుంటారు. మొగుడు దగ్గరకు నలిగిపోయిన మామూలు కట్టుడు చీరెలతో వెడతారు. ఇది చాలా పొరపాటు. భర్తను సంతోషపెట్టడానికి ఆడవాళ్లు అన్నివిధాలా ప్రయత్నించాలి. భర్త దగ్గరకు ఎప్పుడూ చింకిరిగా వెళ్ళకూడదు.

మొగుడుతో అస్తమానం విసుగ్గా మాట్లాడకూడదు. మొగుడు యింటికి వచ్చీ రాగానే ఇంట్లో గొడవలు చిరాకెత్తించేవి చెప్పొద్దు. ఏవైనా ముచ్చటైన కబుర్లు



చెప్పండి. సరదాగా మాట్లాడండి. గొడవ లేవైనా వుంటే తర్వాత చెప్పొచ్చు.
మీకు "సెక్స్" అంటే యిష్టమున్నట్టు మీ ఆయనకు తెలియచెయ్యండి. మీకు "సెక్స్" సుఖం తృప్తి కలిగిస్తున్నట్టు ఆయన్ని మెచ్చుకోండి. మీ అంతట మీరే ఆయనదగ్గర నుంచి "సెక్స్" సుఖం అప్పుడప్పుడు కోరుతూ వుండండి. మీ దృష్టిలో మీఆయన చాలా గొప్పవాడన్నట్టు మీ ఆయనకి తెలియచెయ్యాలి. ఆయన్ని

గు ంచి చులకనగా అందరిలోనూ మాట్లాడ క . మీకెంత కోపం కలిగినా ఆయన్ని గు చి చులకనగా మాట్లాడకూడదు. అ న సన్నమనో, లావుఅనో, పొట్టిఅనో, న ఫుఅనో మీరు ఎత్తిపొడిస్తే ఆయన జీ ంలో తీరని బాధ కలుగుతుంది. ఆయ ని మీతో సుఖపడలేరు. మీరంటే ఆయన కి నమ్మకం వుండదు. అనవసరంగా మీ దాంపత్య సుఖం దగ్ధమైపోతుంది. అ ంచేత ఎప్పుడూ ఆడవాళ్లు భర్తలను

రవించడం అలవాటు చేసుకోవాలి. పొర టునైనా చులకనమాట అనకూడదు.
ఒకరినుంచి ఒకరు "సెక్స్" సుఖం ందేందుకు ప్రయత్నించడమే కాకుండా ొకొకరు ఎక్కువగా "సెక్స్" సుఖాన్ని చ్చేందుకు ప్రయత్నిస్తే మీ దాంపత్య తంలో నూతనాధ్యాయం ప్రారంభమవు ంది.

* * *

## పెళ్ళం ఎనవారికి 'సెక్సు' ప

** ఆడవారికి, మగవారికి వేర్వేరుగా ప్రశ్నలు యివ్వబడ్డాయి. 8 ప్రశ్న లకు పైగా మీ సమాధానం "ఉహూ " అయితే "సెక్స్" సుఖాన్ని మీరు విరివిగా యివ్వగలరు. 7 ప్రశ ంతే మీ సమాధానం "ఉహూం" అయితే కొద్ది ప్రయత్నంతో మీరు ంకా ఎక్కువ సుఖాన్ని యివ్వ గలరు. 5 ప్రశ్నలకు పైగా మీ స ధానం "ఊం" అయితే మీరు వెంటనే ప్రత్యేకంగా సలహా పొంద ం అవసరం.

### ఆడవారికి ప్రశ్నలు

1. మీ భర్త "సెక్స్" క్రియను కుతూహలం చూపినపుడు సాధారణంగా మీరుతలపోటుగా వుందనో, అలస టగా వుందనో అంటూంటారా?
2. "సెక్స్" క్రియల్లో మీకు ఏది ఎక్కువ ఆనందం కలిగిసుందో, ఏది మీకు యిష్టం లేదో మీ భర్తతో చెప్పడానికి సిగ్గుపడి, చెప్పడం మానేశారా?
3. మీ చుట్టాలదగ్గరా, స్నేహితుల దగ్గరా మీభర్తను గురించి మీరు చులకనగా మాట్లాడుతూ వుంటారా?
4. మీ భర్తను గురించి కాకుండా, ఇతర మగవాళ్ళను గురించి మీరు గొప్పగా మాట్లాడుతూ వుంటారా?
5. మీ భర్త మీకు అద్భుతమైన "సెక్స్" సుఖం కలిగిస్తున్నట్టు మీ భర్తతో చెప్పకుండా వున్నారా?
6. రాత్రి పొద్దుపోయేదాకా యింటి పనులు చేసుకుంటూ, మీ భర్తతో సరదాగా కాలం గడిపేందుకు మీరు తీరిక చేసుకోరా?
7. రోజల్లా పనిచేసి యింటికి అలసివచ్చిన భర్తచే మీరు యింటి పనులు కూడా చేయిస్తూ వుంటారా?
8. మీకు యిష్టంలేని పనులు మీ భర్త చేసినప్పుడు శిక్షగా "సెక్స్" సుఖం యివ్వడం నిరాకరిస్తూ వుంటారా?
9. మీ భర్త సరదాకోసం కాకుండా, మగతా ఆడవాళ్ళకు ఈర్ష్య కలిగించడం కోసమే మీరు మంచి మంచి బట్టలు వేసుకుంటారా?
10. పిల్లలు పుట్టిన తర్వాత మీ భర్తతో మీరు సరదాగా కాలం గడపడం మానేశారా?

### మగవారికి ప్రశ్నలు

1. మీ ఆఫీసు కాగితాలు యింటికి తీసుకొచ్చి రాత్రి చాలా సేపు అయ్యేదాకా మీరు పనిచేస్తూ వుంటారా?
2. మీ ఆవిడకు తెలియకుండా ఏవైనా వస్తువులు కొని, మీరు మీ ఆవిడకిచ్చి ఆనందం, ఆశ్చర్యం కలిగించి చాలా కాలమయిపోయిందా?
3. ఇతరుల ఎదురుగా మీ ఆవిడను మీరు నిందిస్తూ వుంటారా?
4. మీ ఆవిడను అప్పుడప్పుడు సరదాగా సినిమాకో, షికారుకో తీసుకువెళ్లేందుకు మీరు విసుక్కుంటూంటారా?
5. ఇంటిదగ్గర మీరు తీరికగా వున్నప్పుడు కూడా మీ ఆవిడ యింటి పనులు అతి కష్టంతో చేసుకుంటూంటే మీరు మీ ఆవిడకు సాయంచేయకుండా చూస్తూ వూరుకుంటారా?
6. మీ మెప్పుకోసం మీ ఆవిడ కష్టపడి ఏవైనా చేస్తే మీరు మెచ్చుకోడం బదులు వంకలుపెడుతూ వుంటారా?
7. మీకు "సెక్స్" అనుభవం కావలసినప్పుడు తప్ప యితర సమయాల్లో ఎప్పుడూ మీ ఆవిడతో శృంగారంగా మాట్లాడరా?
8. "సెక్స్" క్రీడ అయిపోయిన వెంటనే మీ ఆవిడతో ప్రేమగా కబుర్లు చెప్పకుండా మీరు పక్కకు తిరిగిపోయి నిద్రపోతారా?
9. మీ ఆవిడకు అభిలాషగా వుందని మీకు తెలిసినప్పుడు కూడా మీరు 'సెక్స్" క్రియంటే కుతూహలం చూపించరా?
10. మీ ఆవిడ మీకు "సెక్స్" సుఖం చాలా యిస్తున్నట్టు మీ ఆవిడతో మీరు చెప్పడానికి నిర్లక్ష్యం చేశారా?

